(డిటెక్టివ్ కథ)

మిత్రద్రోహం

బి.వి. రమణరావు

నేను కొత్తగా సబ్ ఇన్‌స్పెక్టరుగా చేరిన రోజులవి. పగలల్లా 'రాంగ్ సైడ్' రాత్రల్లా నోలైట్, తప్పితే 'న్యూసెన్స్' కేసులూ కంటే పెద్దకేసులు పట్టుకున్న మొహాలు కారేమో, మాపోలీసు బృందం, నేను రాత్రి చదివి పూర్తిచేసిన అగథాక్రిస్టి నవలలో కథా సారాంశం, డిటెక్టివ్ పోయిరేట్ సూక్ష్మబుద్ధిని గురించి ఉపన్యసిస్తుంటే చెవులు రిక్కబొడుచుకుని, గుడ్లప్పగించి, తెల్లమొహాలు వేసి వింటున్నారు.

"ఖూనీచేసినవాణ్ణి పట్టాలంటే...అలాంటి తెలివుండాలి కావండి...ఈ కత్తులూ, ఈ కుపాకులూ వుండేంలాభం!" అన్నాడు మాహెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, కథలో డిటెక్టివ్‌ను అభినందిస్తూ.

'సమయంరానీ చూపెడతా నాతఢాకా' అని మనస్సులో అనుకుని, ఎందుకయినా మంచిదని, "ఇంతకీ అదంతా కల్పితం... కేవలం ఊహించి రాసింది" అని పైకి అన్నాను.

"ఏమిటిబావా...ఏదో ఊహా, కల్పనా అంటున్నావు," అంటూ ప్రవేశించేడు మాబావ మధు.

"అబ్బే! నువ్వురాస్తున్న 'సైకాలజీ ఆఫ్ ది క్రిమినల్'కి సంబంధించిన కొన్ని అంశాలు మావాళ్లకి చెబుతున్నాలే. అన్నాను.

"అయినా అది నీకు చదివి వినిపించటం నాదే పొరపాటు. ఇంతకీ నేను రాస్తున్నవి ఊహాలో, సిద్ధాంతాలో అవకాశం దొరికితే నిరూపించి చూపెడుదును. ప్రభుత్వం ప్రకటించిన లెఖ్ఖల ప్రకారం సంవత్సరానికి దగ్గిరదగ్గిర తొమ్మిదివేల ఖూనీలు మనదేశంలో జరుగుతున్నాయి. అంటే ఇంచుమించు రోజుకు పాతిక. నువ్వు స్టేషన్ ఛార్జి తీసుకుని రెండునెల లయ్యింది... చెప్పుకుంటే సిగ్గు...నీ అధికారప్రాంతంలో మచ్చుకయినా ఒక్కఖూనీజరగలేదు, పోనీ హత్యారహస్యం భేదించి హంతకుణ్ణి నీకప్పగించి నా సిద్ధాంతాల్ని నిరూపిద్దామంటే."

మధు మా మేనత్తకొడుకు. యూనివర్సిటీలో 'సైకాలజీ' లెక్చరర్. స్వతహాగా చాలా తెలివైనవాడు. కాని డిటెక్టివ్ సాహిత్యంతో బుర్రవేడెక్కి ఈ మధ్య కొన్ని కథలుకూడా రాసి పత్రికలకు పంపించటం, తత్ఫలితంగా తృణమో పణమో అందుకోవటం జరుగుతూంది. దానాదీనా, దొంగతనాలూ, ఖూనీలుచేసే నేరస్థుల మనస్తత్వాలమీద ఓ గ్రంథం గానేసి దేశాన్నుద్ధరించాలన్న ధోరణిలో పడ్డాడు.

★ మిత్రద్రోహం ★

"నీలాంటి ఉద్యమ స్వ్యలు బలవంతంగా మేమిక్కడికి తీసు స్తేనే కాని రారే. నువ్వేమిటి పా నీ అంతట నువ్వే ఇలా వొచ్చేశేవు?" అన్నాను.

"ఏదో ఇలారావడం అలవాటు చేసుకుంటే రేపొద్దున్నెప్పుడైనా బలవంతంగా ఈ స్టేషన్‌కి రావల్సి వచ్చినా, అప్పుడంత కొత్తనిపించదు...ఆ...సరేకాని టిక్కెట్లు దొరకడం కష్టంగా వుందిట. ఇవ్వాళ మొదటి ఆట చరణదాసికి నాకో ఎనిమిదిటిక్కెట్లు..."అని మధు ఏదో చెప్పబోతున్నాడు. ఇంతట్లోకే 304 ఒక పిడుగువంటి శుభవార్త తీసుకొచ్చాడు.

పక్కనే నాలుగుమైళ్లు దూరంలోవున్న పద్మాపురం అనే గ్రామంలో రెండు ఖూనీలుజరిగేయిట. అవూరి కరణంగారే స్వయంగా ఈకబురు తీసుకొచ్చేరు. వద్దు వద్దు అంటున్నా వినకుండా మధుకూడా మాతోబాటు జీప్ ఎక్కేడు. కొంత దూరం వెళ్ళేక, కరణంగారు చెప్పడం మొదలెట్టేరు. "రంగూన్ టెయిలరింగ్ హోమ్" అని పేరు పెట్టుకుని ఇంట్లోనే బట్టలు కుట్టుకుంటూ ధర్మయ్యనే ఒక ఆసామీ చాలా మర్యాదగా మావూళ్ళో కాలక్షేపం చేస్తున్నాడండి. నిన్నరాత్రి అతను ఇంట్లో లేకుండాచూసి, అతని పెళ్ళాన్నీ, పదిహేనేళ్ళగా అతనితోటే వుంటున్న అతని స్నేహితుడు సీతన్ననీ ఎవరో ఖూనీచేసి ఆసీతన్న తాలూకు ఐదారువేల రూపాయల విలువచేసే డబ్బూబదస్కం దోచుకుపోయేరండి."

"ధర్మయ్య ఎక్కడికెళ్ళేడు"

"శేషయ్యనే మరో స్నేహితుడితో కలిసి విశాఖపట్నం వచ్చి మొదటాట చరణదాసి, రెండో ఆట పెంకిపెళ్ళాంకి వెళ్ళేరుట. రెండో ఆట సగంలో తలకాయి నెప్పి వొచ్చిందని చెప్పి శేషయ్య ఇంటికి తిరిగి వచ్చేస్తుంటే, సరిగ్గా ఈ మలుపులోనే... బాబూ జీప్ కొంచెం ఆపించండి.

జీప్ ఆగింది. అందరం దిగేం. అక్కడ నుంచి పద్మాపురం గ్రామం ఇళ్ళు దూరంగా కనబడుతున్నాయి. రోడ్ ప్రక్కనే చెరువుంది. చెరువు కవతలగట్టున రెండు చిన్న పెంకుటిళ్లు కనబడుతున్నాయి. కుడి ప్రక్క ఇల్లు ధర్మయ్యదట. ధర్మయ్య యింటికి కుడివైపునన్నీ పొలాలే. ఎడమ ప్రక్క సుమారోయాభైగజాల దూరంలో ఉన్న రెండో ఇల్లు చలమయ్యనే రైతుది. చలమయ్య ఇంటి దగ్గరనుంచి ఎడమవైపుకో ఫర్లాంగు నడిస్తేనేకాని, మిగతాయిళ్లన్నీ వున్న పెద్దవీథి తగలదు. ధర్మయ్యింటికి వెనకవైపున సుమారొక ఫర్లాంగుదూరంలో ఓ ఇల్లు తాలూకు ప్రహారీగోడ, దాని ప్రక్కనే దేవాలయం కనబడుతున్నాయి. ఈ రోడ్ మలుపునుంచి పొలాల కడ్డంపడి నడిస్తే ధర్మయ్యిల్లు సుమారో నూరుగజాల దూరంలో వుంటుంది. ఈ తబిసీళ్లన్నీ మాకుచెప్పేక మళ్ళీకరణంగా రిలాఅన్నారు: "ఇక్కడికి రాగానే సినీమానుంచి ఇంటికి తిరిగివస్తున్న శేషయ్యకి ధర్మయ్యింట్లో నుంచి కేకలు వినబడ్డాయిటండి. అటుతిరిగి చూస్తూంటే, ధర్మయ్యింటి వెనకవైపునుంచి ఒకమనిషి పరిగెత్తుకుంటూ ఆ ప్రహారీ గోడ వైపు పారిపోతున్నట్టు కనబడిందిటండి. తక్షణం శేషయ్య తనింటికెళ్లడం మానేసి ధర్మయ్యింటికి పరిగెత్తుకువెళ్ళి, తలుపులు తెరిచివుండటంవల్ల సరాసరి లోపలికెళ్ళి చూస్తే సీతన్నశవం, ధర్మయ్యపెళ్ళాం సింగారిశవం కనబడ్డాయిటండి. బయిట కొచ్చి పక్కింటి చలమయ్యని ఊళ్ళోకి పంపి, పదిమంది మనుషుల్ని పోగుచేసుకు రమ్మన్నాడట. అందరూ వచ్చినతర్వాత శేషయ్య చెప్పినవైపున పరుగెత్తి వెతికేరు కాని, అప్పటికప్పుడే వాడెవడో పారిపోయేడు." అని పూర్తిచేశారు.

"అటుపరిగెత్తినవాడెక్కడికెళ్ళగలడు?

"ఆలయం పక్కసందులోంచి వెడితే పెద్దవీధిలోకి దారివుందండి."

"ఆ కనపడే ప్రహారీగోడ ఎవరియింటికి చెందింది?"

"కనకయ్యశెట్టి అనే షావుకారు దండి."

జీప్ అక్కడే ఆపేసి, పొలాలకి అడ్డంపడి నడిచి అందరం ధర్మయ్యింటికి చేరుకున్నాం. ఆ అరుగుమీదే కూర్చున్న ధర్మయ్యని శేషయ్యనీ అక్కడ ఓదారుస్తున్న ఆవూరి పెద్దల్ని కరణంగారు పరిచయం చేసేరు.

వీధితలుపు తీసి లోపలిహాల్లో ప్రవేశించగానే మొదట నాదృష్టి గడియమీద పడింది. గడియ దూరవల్సిన రింగు వంగిపోయి కొంచెం ముందర కొచ్చేసివుంది. ఆ రింగు దగ్గర్నుంచి తలుపు చివరఅంచువరకూ గడియరాపిడివల్ల తలుపు చెక్కకొట్టుకు పోయివుంది. బయిటనుంచి తలుపు బలవంతంగా ఒక్కసారి తోసి తెరిచినట్టు స్పష్టంగా తెలుస్తుంది. హాల్లో కుడివైపున మంచంమీద జంబుకానా, దానిమీద ఓదుప్పటి తలగడా వున్నాయి. వాటిమీద సీతన్న మృతకళేబరం వుంది. కంఠంలోనూ గుండెల్లోనూ ఘోరంగా పొడిచినట్టు రక్తం చిమ్మిన గాయాలున్నాయి. ఈ గాయాల నుంచి స్రవించినరక్తం జంబుకానావరకూ యింకి రెండు పెద్దడాగులు కట్టింది. మెడ కిందవున్న భాగం తలగడా అంతా రక్తమయమయివుంది. అతనికుడికాలు మడమ పక్కకి తిరిగి పాదం వంగిపోయివుంది. అది అతనికి చాలాకాలంగావున్న సొట్టకాలని తెలిసింది. హాల్లోనే ఆ మంచం పక్కనే ధర్మయ్య కుట్టుకునే సింగర్ మిషన్ వుంది.

హాల్లోంచి కుడివైపునున్న గదిలోకి వెళ్ళేం. అంత భయంకరమైన దృశ్యం నేను చూడటం అదే మొదటిసారి. నాబుజంమీద నుంచి మధు బెదురుచూపులు చూసి వెనక్కి వెళ్ళిపోయి సరాసరి వీధిఅరుగు మీద కూర్చున్నాడు. అది ధర్మయ్య పడకగది. అందులోవున్న పాతపందిరపట్టె మంచంమీద ధర్మయ్యభార్య సింగారిశవం పరుపుకు ఏమూలగా పడివుంది. జుట్టు మంచంమీదనుంచి కిందకి వేళ్ళాడుతూవుంది. సింగారి శరీరం పొడుగునా నాలుగుచోట్ల దారుణమైన గాయాలున్నాయి. రక్తం మంచంమీదే కాకుండా గది నాలుగుమూలలా చిమ్మి పక్కనున్న నేలమీద మడుగులుకట్టింది. మంచంకోడు దగ్గరే బట్టలు కత్తిరించే పెద్ద కత్తెర రక్తపూరితమై పడివుంది. గాయాలకేసి

కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్‌లెట్స్ (రిజిష్టర్డ్) గర్భమురాకుండేందుకు
తేలికగానోటిలో వేసుకొని మింగేమందు 12 రోజులు మందు వాడిన యడల
గర్భధారణ కాకుండా చేయును..
పూర్తికోర్సు ప్యాకెట్టు
24 మాత్రలు
వెల రు 12/- వి.పి. అదనము
ప్రతిచోట దొరుకును
ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు...

SEENU & CO.,
28 K TANDAVARAYA GRAMANI ST - MADRAS 21
GRAMS: ORCAS, (ESTD 1946). PHONE 55357.
(ADVT PERMITTED UNDER G O MS. NO 1121 HEALTH)

చూస్తే చాలు ఆ కత్తెరే హత్యాయుధం అనడానికి వేరే ఆధారం అక్కర్లేదు.

సింగారి వయస్సు సుమారు పాతిక సంవత్సరాలుంటాయి. చక్కటి వంపులు తిరిగిన శరీరం. పెద్దకళ్లు. ఒక్క క్షణం ఆ మొహంలోకి చూస్తూ హంతకుణ్ని ఉరికంబమెక్కించి ఆమె తరఫున పగసాధించడానికి మనస్సులోనే శపథం చేసుకున్నాను.

అమ్మంచంకిందనే సీతన్నకు చెందిన ట్రంకు పెట్టె తాళం బద్దలు కొట్టి వుంది. అందులో బట్టలన్నీ చిందరవందరగా పడివున్నాయి. ట్రంకుపెట్టె బయట ఒక చిన్న కర్రపెట్టె తెరిచి పడివుంది. ఆ చిన్న కర్ర పెట్లో ప్రోమిసరీనోట్లు వ్రాయటానికి కావల్సిన స్టాంపు కాగితాలూ, రెవిన్యూస్టాంపులూ తప్ప ఇంకేమీ లేవు. అందులోనే సీతన్న డబ్బు, అప్పు పత్రాలూ దాచేవాడుట. అవన్నీ దొంగిలించబడ్డాయిట.

ఆ గదిలోంచి వంటింట్లోకి వెళ్లి చూసేం. రెండు మూడు చోట్ల రక్త బిందువులు కనబడ్డాయి. వంట ఇంట్లోంచి దొడ్డివైపుకు వున్న తలుపు తెరిచేవుంది. అది తెరచుకుని అందులోంచే హంతకుడు పారిపోయి వుండాలి.

హంతకుడు ఆచూకీ కనిపెట్టడానికి సహాయపడే ఆధారాలింకేమీ అక్కడ కనబడలేదు. వేలుముద్రలు తియ్యటానికి కావల్సిన పరికరాల్ని, శవపరీక్ష చెయ్యటానికి డాక్టర్ని, హత్యాన్వేషణకుపయోగపడే ప్రదేశాల్ని వస్తువుల్ని ఫోటోలు తియ్యటానికో ఫోటోగ్రాఫర్ ని తీసుకురమ్మని జీప్ మీద కానిస్టేబుల్ ని పంపించేను. ధర్మయ్యింట్లో ఎడమవైపునవున్న గది ఖాళీచేసి అందులో రెండుకుర్చీలు మాకు వేసేరు.

ధైర్యంగా వుండి మాకు సహకరించవల్సిందని ఓదార్పు మాటల్తో ధర్మయ్య వాఙ్మూలం తీసుకున్నాను.

నే: రాత్రి నువ్వెక్కడున్నావు? ఈ హత్యా సమాచారం నీ కెప్పుడు తెలిసింది? నువ్వు ఎప్పుడు ఇక్కడికి తిరిగివచ్చేవు?

ధ: రాత్రి రెండో ఆట చూసి సత్రవులో పడుకున్నానండి. రాత్రి మూడుగంటలా ప్రాంతంలో శేషయ్య తిరిగొచ్చి నాకు చెప్పేడు. ఇద్దరం కలిసి తెల్లారేటప్పటికి ఇక్కడికొచ్చేసేమండి.

ధర్మయ్యను పంపించేసినతర్వాత శేషయ్యని పిలిపించేను. కరణంగారు మాకు దార్లో చెప్పినదేటు. చ. తప్పకుండా చెప్పేడు.

నే: మీరిద్దరూ కలసి ఇలా సినిమాలకెళ్ళే అలవాటు ఇదివరకునుంచీ వుందా?

శే: ఉందండి. వెళ్లినప్పుడల్లా రెండాటలూ చూసి, రాత్రి టర్నర్ సత్రవులో పడుకుని మర్నాడు పొద్దున్నే బజారుపని చూసుకుని మధ్యాన్నానికింటికొచ్చేస్తూ వుంటాం.

నే: ఆటమధ్యలో వచ్చేసేటంత తలనొప్పికి కారణం-సినీమా అంత బాగుండటం వల్లనా, లేకపోతే, వంట్లో స్వస్థత చాలకనా?"

శే: రెండూనండి.

"నువ్వు రాత్రి రెండో ఆట సగంలో వచ్చేసినప్పుడు అవుట్ పాస్ తీసుకున్నావా?" అని అడిగేడు మధు.

"చిత్తం... ఇదిగోనండి" అంటూ జేబులోంచి తీసి అవుట్ పాస్ నాచేతి కిచ్చేడు శేషయ్య.

తర్వాత పక్కింట్లో కాపరముంటున్న చలమయ్యని పిలిచేను.

నే: నిన్నరాత్రి యింత గొడవ జరిగితే మీకు తెలియలేదా?

చ: తెలియకేం బాబూ... ముందర పెద్ద శబ్దమయిందండి. మెలుకువొచ్చి అదేంటో అని ఆలోచించేవేళకి ధర్మయ్యింట్లోంచి కేకలు వినబడ్డాయండి. బయట కొచ్చి చూస్తే అంతా చీకటి. ధర్మయ్యింటి వేపు పదడుగులేసి "సీతన్న బావా" అని పిలిచేనండి. జవాబు లేకపోవడంతోటే మళ్లీ యింట్లోకొచ్చి లాంతరు వెలిగించుకుని చేతి కర్ర పుచ్చుకుని బయటకొస్తుంటే, ధర్మయ్యింటి మెట్లు శేషయ్యెక్కుతున్నాడు. నేను ధర్మయ్యింటిదగ్గర కొచ్చేప్పటికి శేషయ్య ఇంట్లోంచి బయటకొచ్చి... ఖూనీ జరిగిందని చెప్పి నన్ను ఊళ్ళోకెళ్ళి మనుషుల్ని తీసుకురమ్మని పంపించేడు."

నే: "రెండోసారి నువ్వు బయిటకొచ్చినప్పుడు ధర్మయ్యయింటి మెట్లెక్కుతూ శేషయ్య నీకు కనపడ్డాడు. మొదటిసారి బయట కొచ్చినప్పుడు, నీ కెవరూ కనబడలేదు. అవునా?"

చ: చిత్తం.

నే: శేషయ్య నీకు కనబడే ముందర కాని, తర్వాత నువ్వు మనుషుల్ని పోగేసుకుని వచ్చేలోగా కాని ధర్మయ్యింటికి ఎవరెళ్ళింది, ఏం జరిగింది నీకు తెలీదు?

చ: చిత్తం.

నే: శేషయ్య ఖూనీ జరిగిందని చెప్పినప్పుడు నువ్వు ధర్మయ్యయింట్లోకెళ్లి చూడలేదు కదూ?

చ: లేదండి.

మధు: సింగారి ఎలాంటి మనిషి?

చ: నాకు తెలీదండి.

మధు: చాలా మంచి మనిషని నిశ్చయంగా చెప్పలేనంటావు.

చ: నాకు తెలీదు బాబూ.

మధు: సరే కాని నీకూ శేషయ్యకీ ఏమైనా చుట్టరికం వుందా?

చ: ఉందండి. శేషయ్య మా ఆవిడికి మేనత్తకొడుకు.

హాయిగా నుండుడు

పరిశుభ్రమైన సొగసగు చర్మ సౌందర్యముగల యువతి ఇట్లు చెప్పుచున్నది, "హమామ్ నాకు తగిన సబ్బు" అది ఎంతో శుద్ధమైనది మరియు చాల పరిమళమైనది. టాటావారి హమామ్ టాయిలెట్ సబ్బుతో ప్రతిరోజూ నేనుస్నానము చేయుట నాకుప్రీతి.

టాటావారి

హమామ్

టాయిలెట్ సబ్బు

100% భారతీయమూలధనం-యాజమాన్యం-శ్రమ

★ మిత్రద్రోహం ★

మధు : తరచు మీ ఇంటికొస్తూ వుంటాడా?

చ : ఎందుకు రాడండీ! ధర్మయ్యింటికొచ్చినప్పుడల్లా మా యింట్లో పలకరించి వెడుతూనే వుంటాడు.

చలమయ్య బయటికి వెళ్ళిపోయేక "ఓసారి చలమయ్య భార్యనికూడా రమ్మని కబురుపెట్టు" అన్నాడు మధు. "అంత చూడాలని వుంటే వెళ్ళి చూసి రా" అన్నాను. ఇంతలో కరణంగారు లోపలికి రాగానే, తన కుర్చీ ఖాళీచేసి ఆయనకిచ్చి మధు బయిట కెళ్ళేడు.

నే : ధర్మయ్య సింగారి సీతన్న—రంగూన్‌నుంచి వచ్చేరుకదా - వీళ్ళ పుట్టుపూర్వోత్తరాలు మీ కేమైనా తెలుసా?

క : అవన్నీ ధర్మయ్యే యీ వూరొచ్చాగానే చెప్పేడు అందరికీ. పదిహేను సంవత్సరాల క్రితం రంగూన్‌లో ధర్మయ్యకీ సీతన్నకీ స్నేహం కుదిరిందటండి. అప్పట్నుంచీ అన్నదమ్ముల్లాగ ఒకేచోట వుంటూ వచ్చేరట. ధర్మయ్య కంటే సీతన్న డబ్బు ఎక్కువ సంపాదించేవాడుట. తక్కువ ఖర్చు పెట్టేవాడుట. దానాదీనా ఐదేళ్ళ క్రితం అతని దగ్గర రెండు మూడువేల రూపాయిల రొక్కం ఉండేదట. ఆరోజుల్లోనే ప్రమాదవశాత్తూ సీతన్న కాలు విరిగిందట. అది కుదిరేవరకూ సింగారి తల్లిని సీతన్నకు పరిచర్య చెయ్యటానికి ధర్మయ్య ఏర్పాటు చేసేడుట. మధ్య మధ్య తల్లి రావడానికి వీలు లేనప్పుడు సింగారే వచ్చి కట్టుకట్టి వంట చేసిపెట్టి పోయేదట. తన కష్ట సుఖాలు చెప్పుకోడంలో సింగారి ఒకసారి ధర్మయ్యతో తన తండ్రి తన్ను పడుపువృత్తిలోకి దిగమని బలవంతం చేస్తున్నాడని తన బ్రతుకు దినదినగండంగా వుందనీ చెప్పుకుందట. ఆసాయంత్రమే సీతన్నతో సంప్రదించి సింగారిని పెళ్ళాడతానని చెప్పి ధర్మయ్య ఎవరితోటీ చెప్పకుండా మూటా ముల్లె సర్దుకుని సీతన్నని సింగారినీ తీసుకుని అప్పుడే బయల్దేరబోయే ఓడ యెక్కేసి పారిపోయొచ్చేరటండి. ఇక్కడికొచ్చిన తర్వాత ధర్మయ్య సింగారిని పెళ్ళాడేడు. సీతన్న కాలు సొట్టకాలయిపోవటంవల్ల ఏ పని చెయ్యటానికీ యిష్టపడక తన దగ్గిరున్న డబ్బుతో వడ్డీవ్యాపారం మొదలెట్టి ఈ నాలుగేళ్లలోనూ మొత్తం ఐదారువేల రూపాయల ఆస్తిపరుడయ్యేడండి. ఇప్పుడు ఈ ఇల్లు చలమయ్య దగ్గిరే ధర్మయ్య పేరిట సీతన్నే కొన్నాడు."

నే : ఈ వూర్లో మరో వడ్డీ వ్యాపారస్థు డెవడైనా వున్నాడా?

క : చిత్తం. కనకయ్యశెట్టి అనే అతను వున్నాడండి.

నే : అంటే...ఈ ఇంటి వెనకాల కనబడే ప్రహారీగోడ అతనిదే అన్నారు కదూ?

క : అవునండి.

నే : మరి అటే కదా హంతకుడు పారిపోయేడని శేషయ్యన్నాడు. అక్కడ మీరు వెతికించేరా?

క : వెతికించేమండి. రాత్రి అక్కడ కొందరు వెతుకుతుంటే ఆ అలికిడికి కనకయ్యశెట్టి కళ్లు నులుపుకుంటూ దొడ్డి తలుపు తీసి అందరితోబాటూ తనుకూడా ఆ ప్రాంతమంతా వెతికేడండి.

నే : సీతన్నకి కనకయ్యశెట్టికి ఏమైనా శత్రుత్వముందా?

క : ఏమీ లేదండి. ఉంటే వ్యాపారరీత్యా ఈర్ష్య వుండొచ్చు. ఎంచేతనంటే సీతన్న వచ్చేక కనకయ్యశెట్టి వడ్డీ వ్యాపారం దెబ్బతిన్నదండి.

నే : పోనీ...ఈ వూళ్ళో సీతన్న దగ్గర పెద్ద మొత్తాలు అప్పుతీసుకున్న వాళ్ళెవరో చెప్పగలరా?

క : తను ఇప్పుడుంటున్న ఇంటిమీద చలమయ్య పదిహేను వందలు తీసుకుని నిరుడే తన కూతురుకి పెళ్ళిచేసేడండి. తర్వాత ఓ వెయ్యి రూపాయిలు ఈయేడే శేషయ్య తీసుకున్నాడు. చవగ్గా తనపొలం సరిహద్దులోనే అమ్మకానికొస్తే దాంతో కొనుక్కున్నాడు. కాని ఈఇద్దరూ అప్పు రెండు మూడేళ్ళల్లో తీర్చేయగల సమర్థులే. మిగిలిన అప్పులన్నీ వందా రెండువందలూను."

తర్వాత ధర్మయ్య శేషయ్యల అంతరంగిక స్నేహితుల్ని దర్యాప్తు చెయ్యగా మరికొన్ని సంగతులు బయటపడ్డాయి.

ధర్మయ్య, శేషయ్యలకి రంగూన్‌లో కూడా స్నేహముండేదిట. ధర్మయ్య రావడానికి రెండేళ్ళ క్రితం, శేషయ్య ఈ వూరొచ్చి భూమికొనుక్కుని స్థిరపడ్డాడు. శేషయ్య రంగూన్‌లో వుండగా కొన్నాళ్లు శేషయ్యని సింగారితండ్రి సింగారినిచ్చి పెళ్ళిచేసేస్తానని నమ్మపెట్టి డబ్బు గుంజేవాడుట. ఇక్కడికివచ్చే ముందర సింగారి తండ్రి మోసాన్ని గ్రహించి వాణ్ణికి నాలుగుతన్ని ఎవరికీ చెప్పకుండా ఇక్కడికి తిరిగి వొచ్చేసేడుట. ఈ వివరాలన్నీ ఇక్కడికొచ్చేక శేషయ్య ధర్మయ్యకి చెప్పేడుట.

రానురాను కేసు అగాధమయ్యేలా కనబడింది. శేషయ్య చలమయ్య కనకయ్యశెట్టి—ఈముగ్గురికీ ఈహత్యవల్ల లాభం కనబడుతుంది. హత్యచెయ్యటానికీ చేయించటానికీ ఈ ముగ్గురికీ అవకాశాలున్నాయి. శేషయ్య ఏం చేసేడో చూసింది చలమయ్య. చలమయ్య ఏం చేసేడో చూసింది శేషయ్య. ఈఇద్దరూ బంధువులు. ఈ యిద్దరూ కూడబలుక్కుని ఈ ఘోరం చేసినా చేసి వుండొచ్చు. పోయిన డబ్బూ ఆ అప్పు పత్రాలూ ఏమయ్యేయో తెలిసేవరకూ ఈ కేసు అంతుదొరకడం కష్టం. ఇలా ఆలోచించుకుంటూంటే మళ్ళీ మధు వచ్చేడు.

మ: చలమయ్యభార్యని కలుసుకువచ్చేను

నే: మంచి పని చేసేవు. ఇంతకీ తన్నులు తినకుండా తిరిగొచ్చేవు. అదే పదివేలు.

మ: సరే కాని...శేషయ్యని ధర్మయ్యని మరికొన్ని విషయాలడగాలి...ఓసారి పిలిపిస్తావా?"

ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయింది. పైగా పోస్టుమార్టమ్ రిపోర్టు, ఫోటోగ్రాఫర్ వగైరాలూ రాలేదు. ఈలోగా మాబావ మేధాశక్తిని కొంత చవిచూడొచ్చునని శేషయ్యని రప్పించేను.

మ: హత్యకి సహాయపడటం, హత్యాన్వేషణకి కావాల్సిన ఆధారాలను దాచడం చూసినవి చూడలేదని, చూడనివి చూసేనని అబద్ధమాడటం—ఈ నేరాలకి శిక్ష ఏమిటో తెలుసా?

శే: చిత్తం. తెలుసండి.

మ: సరే మీరిక్కడ కాస్సేపు కూర్చుని వెళ్లండి.

నాకు అంత చిరాకులోనూ నవ్వొచ్చింది. మా బావ పడ్డశ్రమకి ఫ్లాస్కులోంచి గ్లాసులో పోసి కాఫీ అందించేను. నిశ్శబ్దంగా కాఫీ తాగి సావకాశంగా సిగరెట్ వెలిగించి రెండు దమ్ములు పీల్చి గడియారం చూసుకుని "ఆల్ రైట్ 304 ధర్మయ్యగారిని ప్రవేశపెట్టు" అన్నాడు మధు.

304 ధర్మయ్యని లోపలికి తీసుకొచ్చేక మధు శేషయ్యతో "శేషయ్యగారూ మీ నేరానికి శిక్షతప్పదు ఎటువంటి శిక్షపడేదీ ధర్మయ్య అనుగ్రహంమీద ఆధారపడి వుంటుంది. "మిస్టర్ 304" ఆయన్ని జాగ్రత్తగా బయిటికి తీసుకెళ్లు" అన్నాడు. శేషయ్య ఏదో అనబోతూంటే, మధు కనుసౌంజ్ఞ ననుసరించి 304 శేషయ్యని బయిటికి తీసుకెళ్ళి తలుపు మూసేసేడు.

బయటకెడుతున్న శేషయ్య కేసీ, నాకేసీ, మధూకేసీ విస్తుపోయిచూసి ధర్మయ్య "దేనికి బాబూ నా అనుగ్రహం?" అన్నాడు.

మ : శేషయ్య తన నేరాన్ని ఒప్పుకున్నాడు.

ధ : నేరమేంటి!

మ : సీతన్న శవాన్ని ఆ గదిలోంచి హాల్లోకి మార్చడం. నువ్వు తప్పించుకు పారిపోవటానికి సహాయపడటం.

నిలువునా నవ్వు కూలిపోయినట్టు కూలిపోయి చేతులతో ముఖం కప్పుకుని ధర్మయ్య "బాబూ......జరిగిందేదో జరిగిపోయింది. నా కిష్టం లేకపోయినా నన్ను కాపాడదామన్న ఉద్దేశంతో ఇందులో శేషయ్య తలదూర్చేడు. నేనేమయిపోయినా బాధలేదు. శేషయ్యని మాత్రం రక్షించండి" అంటూ భోరున ఏడవడం మొదలెట్టేడు.

హాలో నేను తిరుగుతూ ఆ గది నా చుట్టూ తిరుగుతున్నట్టు నా కంతా అగమ్యగోచరంగా కనబడింది. కళ్లు తుడుచుకుని గొంతు సవరించుకుని ధర్మయ్య చెప్పడం మొదలెట్టేడు. "సంవత్సరంనుంచి శేషయ్య సీతన్నకి పెళ్ళిచేసి నా ఇంట్లోంచి పంపించేసి వేరే కాపరం పెట్టించమని సలహా చెబుతూ వొచ్చేడు. దాంట్లో అర్థం తెలుసుకోలేకపోయేను. నిన్న రాత్రి మొదటాట సినిమాఅయినతర్వాత, మాటల్లో శేషయ్య, సింగారికీ సీతన్నకీ సంబంధం వుందనీ సీతన్న నాకు మిత్రద్రోహం చేస్తున్నాడనీ తేల్చేడు. రెండోఆట సగంలో నేనింక ఉండబట్టలేక, శేషయ్యతో చెప్పకుండా తిన్నగా ఇంటి కొచ్చేసేను. మెల్లిగా మా ఇంటి మెట్లెక్కుతుంటే లోపలినుంచి సింగారి సీతన్నల నవ్వులూ కేరింతాలు పడకగదిలోనుంచి వినబడ్డాయి. బలంకొద్దీ తలుపు భళ్లున తెరిచేను. మిషన్ మీద ఎదురుగుండా కత్తెర కనబడింది. అది తీసుకుని పడకగదిలోకి ఒక్క గంతులో వెళ్ళేను. మంచంమీదనుంచి లేవబోతున్న సీతన్నని కసితీరా కత్తెరతో పొడిచేను. పెళ్ళి వొద్దనడం, ఇల్లు నా పేర కొనడం, సింగారికి చీరలు నగలు కొనుక్కోమని డబ్బివ్వటం-ఇవన్నీ ఎందుకో నా కప్పు డర్థమయింది. సింగారి అదురుపడి కేకలెయ్యబోయింది. రెట్టించిన కోపంతో సింగారి జుట్టు పట్టుకుని ఒళ్ళంతా పొడిచేసి చంపేను. ఇంకా కత్తెర చేతులో వుండగానే శేషయ్య ఒగుర్చుకుంటూ వచ్చి, ఒక్క క్షణం అలాగే నిలబడిపోయి నన్ను వంటింట్లో వుండమని చెప్పి తను బయటకెళ్ళి చలమయ్యని ఊళ్లోకి పంపించి తను మళ్లీ లోపలి కొచ్చేడు. శేషయ్య సలహామీద మే మిద్దరం కలిసి సీతన్న శవాన్ని హాల్లో మంచంమీదికి మార్చేం. తర్వాత పాగా కొయ్య నున్న మగోజత బట్టలు నాకిచ్చి వంటింటి తలుపు తీసుకు పారిపోయి ఊరిబయిట కొలను దగ్గర ఒళ్లు కడుక్కుని గుడ్డలు మార్చుకుని తిన్నగా సత్రవు దగ్గరకి పొమ్మని సలహా యిచ్చేడు. మళ్లీ బతుకుమీద ఆశపుట్టి శేషయ్యమాట కాదనలేకపోయేను."

మ: సీతన్న పెట్టె బద్దలుకొట్టి దొంగతనం జరిగినట్టు ఎత్తువేసింది శేషయ్యన్నమాట.

ధ: చిత్తం. తర్వాత రాత్రి మూడు గంటలకి సత్రపు దగ్గర నన్ను కలుసుకుని అన్నీ తను జాగ్రత్త పెట్టే నన్నీ, కేసు గొడవయిన తరవాత డబ్బు మాత్రం నాకిచ్చేసి కాగితాలు మాత్రం తగలబెట్టేస్తానని చెప్పేడండి."

బేడీలు వేయించి ధర్మయ్యని బయటకి పంపించేక మధుతో, "మైడియర్ షెర్లాక్ హోమ్స్...హంతకుణ్ణి ఎలా పసిగట్టేవో నాకింకా అర్థం కాలేదు," అన్నాను.

మ: సింపుల్...మైడియర్ వాట్సన్... వెరీ సింపుల్... నువ్వు ఎక్కడ పప్పులో కాలేసేవంటే, హత్యకీ దొంగతనానికీ సంబంధం వుందనుకోవడం.

నే: ఎందు కనుకోకూడదూ?

మ: దొంగతనం చెయ్యదల్చుకున్నవాడు వీధి తలుపు భళ్ళున తెరిచి లోపలికెళ్ళడు. ఒకవేళ అలా వెళ్ళినాకూడా కత్తో బల్లెమో తీసుకెడతాడు కాని వాళ్ళని చంపడానికి అక్కడ కత్తెర వుంటుందని కలగంటాడా? అసలు కత్తెరతో పొడవడం అంత సులభం కాదు. కత్తెర పట్టుకోవడానికే కొంత అనుభవం వుండాలి. ఇంకోవిషయం-చంపటానికి గుండెల్లోనో కంఠంలోనో పొడిస్తే చాలదూ. ఒళ్ళంతా ఎందుకు పొడవాలి! అందుచేత వీధి తలుపు తెరిచిన పద్ధతి, హత్యాయుధం, హత్యావిధానం కేవలం ఈ హత్య పట్టరాని ఆవేశంలో జరిగిందని చెబుతూనే వున్నాయి.

నే: మరి శవాన్ని మార్చిన సంగతి?

మ: సింగారి పడుకున్న గదిలో గదంతా చిమ్మిన రక్తం హాల్లో చిమ్మలేదేం? కేవలం తలగడా దుప్పటీ జంబుకానా తడిసేయి. అవి గాయాలనుండి కారిన రక్తం డాగులు. పోటు పొడిచిన తర్వాత కత్తెర పైకి లాగెయ్యగానే గాయంనుంచి రక్తం చిమ్ముతుంది. అదీకాక మంచంమీద పక్కనున్న గోడమీద చిమ్మినరక్తం సింగారి గాయాలనుంచి అనుకోవాలి. మరి మంచం బయిటచిమ్మిన రక్తం? అక్కడున్న డాగులూ?

నే: మరి శేషయ్యకి ఎవడో పారిపోయినట్టు కనపడటం...

మ: శుద్ధబద్ధమని కనబడుతూనే వుంది. కేకలు వినపడ్డ మరుక్షణంలో మనిషి పారిపోవడం చూసేనంటాడు కదా. చంపినవాడు పెట్టె బద్దలుకొట్టాలి, అందులోంచి మళ్ళీ క్రమపెట్టి తీసి బద్దలుకొట్టి డబ్బూ కాగితాలూ తీసుకుని వంటింటి తలుపు తెరుచుకుని పారిపోవాలి. ఎంతలేదన్నా హత్య తర్వాత ఐదారు నిమిషాలయినా పడుతుంది. ఈ ఐదారు నిమిషాలూ శేషయ్య అరుగుపలోనే నిలబడివున్నట్లయితే, చలమయ్య లాంతరు పుచ్చుకుని ధర్మయ్యింట్లో ప్రవేశించి వుండేవాడు.

నే: అసలెవడో కనబడినట్టెందుకు అబద్ధమాడాలి?

మ: ధర్మయ్యని రోడ్డువైపు పారిపొమ్మన్నాడుకదా. తర్వాత ఊళ్ళోవాళ్లు వెతకడానికని రోడ్డువైపు పరిగెడితే ధర్మయ్య దొరికిపోవచ్చు. అంచేత ప్రహరీ గోడవైపు అందర్నీ తప్పుదారి తొక్కించేడు.

నే: అంతా బాగానే వుందికాని... ధర్మయ్య తన నేరాన్ని ఒప్పుకోకపోతే, ఈ కేసు నిరూపించడానికి నిదర్శనాలున్నాయా?

మ: ఈతలుపు కొట్టేవాడు 101 అయి వుండాలి...ఓ...యిదుగో.... ఏమోయ్... కాయా పండా?

101: పండేనండి. ఇదిగో చాక్కొ సంచా. మీరుచెప్పినట్టే మనకి మూడో మైలులో ఎదురయిన పంటకాలవ దగ్గిరంతా నేనూ ఇద్దరు దారేపోయేవాళ్ళూ వెతికేం. ఆదగ్గిరలోనే పొదల్లో ఈరక్తం మరకలున్న గుడ్డలు దొరికేయండి.

మ: మరి సినిమాహాల్లో కనుక్కున్నావా?

101: ఒకటి కాదు... రెండు అవుట్ పాస్ లు పోయాయిటండి. "బావా మరొక్క సందేహం..." అన్నాను 101 బయిట కెళ్ళిపోయేక.

మ: సింగారికీ సీతన్నకీ వున్న సంబంధం శేషయ్యకెలా తెలుసునూ అంటావు, అవునా? ఆప్రశ్నే నన్నూ చాలా తికమకపెట్టింది. దానికి ఒకటే అవకాశం వుంది. పక్కింటివాళ్ళద్వారా తెలిసివుండాలి. అనుకున్నట్టుగానే చలమయ్యభార్యతో శేషయ్యకి బంధుత్వంవుందని తెలిసింది. నేను చలమయ్యభార్య దగ్గరకెళ్లి డబాయించేటప్పటికి తనే శేషయ్యతో చెప్పినని ఆయిల్లాలు ఒప్పుకుంది."

"ఇంతకీ నువ్వు రాస్తున్న పుస్తకం ఎప్పటికి పూర్తవుతుందీ...అఁ......304... చూడు ఈ యిరవైరూపాయిలూ నీదగ్గరుంచుకుని, మా బావకి ఎనిమిది నాకొకటి మొత్తం తొమ్మిది టిక్కెట్లు 'చరణదాసి' మొదటాటకి రిజర్వు చెయ్యించు. మిగిలిన డబ్బు దగ్గిరుంచుకుని ఈ కేసుమీద వచ్చిన మా ఆరుగురు కానిస్టేబుల్స్ రాత్రి రెండో ఆటకి కొట్టెయ్యండి," అన్నాను ధీమాగా జేబులోంచి డబ్బు తీసి అందిస్తూ. ★